# WORLD HEART DAY

Date : 29-09-2018

No. of Participants : 50 Students

Guest Details : TDP MLA Sri Damacharla Janardhan garu, KIMS management and doctors

RISE NSS Unit in collaboration with KIMS management conducted awareness rally to stay fit and keep heart healthier. This WORLD HEART DAY was initiated with a tagline "ONE WORLD, ONE HOME, ONE HEART" and saying to Create a Heart – Healthy Environment.

Rally was started at church center, Ongole and till the Kurnool road flyover. Several Participants from different colleges also participated independently along with the students, doctors and KIMS hospital management.







N.S.S. Programme Officer
...shna Sai Prakasam Group of Institutions













N.S.S. Programme Officer
RISE Krishna Sai Prakasam Group of Institutions

# అవగాహన కార్యక్రమాలు

ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని వివిధ ఆసుపత్రుల యాజమాన్యాలు ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించారు. కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ప్రారంభించారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

◗ అమృత హార్ట్‌కేర్ ఆసుపత్రిలో వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ కేశవ ఉచిత వైద్య పరీక్షలు చేశారు. గుండె జబ్బులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో వైద్యులు సుధీర్ కుమార్, శ్రవణ్, మానసిక వైద్య నిపుణురాలు అన్నపూర్ణ, రేఖ తదితరులు పాల్గొన్నారు.




ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

## సామాజిక సేవతోనే దేశ సమగ్రాభివృద్ధి

ఒంగోలు టౌన్: సామాజిక సేవతోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ పీఎస్ఎస్ పాల్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక పీజీ సెంటర్‌లో శనివారం ఎన్ఎస్ఎస్‌పై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ అంటేనే సేవా భావమని, అందులోని సభ్యులు సేవాభావాన్ని అలవర్చుకోవడంతో పాటు చుట్టుపక్కల ఉన్న వారికి సేవా ఆవశ్యకత గురించి వివరించాలన్నారు. పీజీ సెంటర్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి. సోమశేఖర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అందించే సేవ వెలకట్టలేనిదన్నారు. వారి సేవలు సమాజానికి, దేశానికి ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం హర్షప్రీతమ్‌దేవ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ రాష్ట్రస్థాయి ఉత్తమ కో ఆర్డినేటర్‌గా ఎంపికైన పాల్‌కుమార్‌ను సన్మానించారు.



మాట్లాడుతున్న ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ పాల్‌కుమార్

## ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా నాయకురాళ్లు

ఒంగోలు టౌన్: రాజమండ్రిలో అక్టోబర్ 3 నుంచి 5వ తేదీ వరకు జరగనున్న ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి ఎస్‌కే మున్వర్ సుల్తానా పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శనివారం స్థానిక ఎల్‌బీజీ భవన్‌లో ఆవిష్కరించారు. రాష్ట్రంలోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం, మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హత్యలను ఎండగడుతూ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామన్నారు. జిల్లా నుంచి అధిక సంఖ్యలో మహిళలు రాష్ట్ర మహాసభల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు యూ ఆదిలక్ష్మి, నాయకురాళ్లు కె. రమాదేవి, ఏ సీతామహాలక్ష్మి,

## వ్యాయామంతో ఆరోగ్యం పదిలం




కిమ్స్ వైద్యశాల ఆధ్వర్యంలో ర్యాలీ

### నగరంలో కిమ్స్ ఆధ్వర్యంలో 3కే వాక్

ఒంగోలు సెంట్రల్: ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకునేందుకు ప్రతి రోజూ వ్యాయామం చేయాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అన్నారు. ప్రపంచ గుండె ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కిమ్స్ వైద్యశాల ఆధ్వర్యంలో నగరంలో 3కె వాక్‌ను ఎమ్మెల్యే స్థానిక ప్రకాశం భవన్ వద్ద ప్రారంభించారు. కిమ్స్ వైద్యశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి. గిరినాయుడు మాట్లాడుతూ కిమ్స్ హాస్పిటల్ గుండెకు సంబంధించి అధునాతన చికిత్సలను ఒంగోలులో అందిస్తున్నట్లు తెలిపారు. కార్డియాలజిస్టు డాక్టర్ కె. శ్రీధర్‌బాబు, డాక్టర్ ఓ హరీష్‌లు మాట్లాడుతూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. పొగతాగడం మాని వేయాలన్నారు. కార్యక్రమంలో కిమ్స్ జనరల్ మేనేజర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**సంఘమిత్రలో ఉచిత వైద్య పరీక్షలు**

ప్రపంచ గుండె ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రమేష్ సంఘమిత్ర వైద్యశాలలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీసులు, వారి కుటుంబాలకు ఉచిత సేవలందించారు. కార్యక్రమంలో కార్డియాలజిస్టు డాక్టర్ సెంథిల్‌కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ మాచిరాజు రామచంద్రరావు, డాక్టర్ చెంచురామిరెడ్డి, అదనపు ఎస్పీ డాక్టర్ శివారెడ్డి, ఏఆర్ డీఎస్పీ రాఘవేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

**అమృత హార్ట్ వైద్యశాలలో..**

ప్రపంచ గుండె ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అమృత హార్ట్ వైద్యశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో కార్డియాలజిస్టు డాక్టర్ కేశవ రోగులను పరీక్షించి అవగాహనా సమావేశం నిర్వహించారు. గుండె జబ్బు వచ్చినప్పుడు వైద్యశాలకు చేరుకునే లోపు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. కార్యక్రమంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ కేశవ, డాక్టర్ సుధీర్‌కుమార్, డాక్టర్ శ్రవణ్, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ రేఖ, మేనేజర్ బ్రహ్మానందం, పీఆర్‌ఓలు సుధాకర్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

N.S.S. Programme Officer
Krishna Sai Prakasam Group of Institutions